

# చైతన్యరథం



FIRST MULTIMEDIA E-PAPER IN ANDHRA PRADESH

## విజయ శంఖారావం






## జీవో నెం.1పై విచారణ నేటికీ వాయిదా



## చదువు, సంస్కారాల కలబోత లోకేష్

## మీ గుర్తింపు ఎందుకు రద్దు చేయకూడదు?



## యువగళం పాదయాత్రకు షరతులతో అనుమతి



చైతన్యరథం

https://www.telugudesam.org/

"ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా యువగళం పాదయాత్ర ఆగదు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు అండగా నిలిచి పాదయాత్రను ముందుకు నడిపిస్తారు.

– పయ్యావుల కేశవ్, ఉరవకొండ ఎమ్మెల్యే





## పేదలకు నిత్యావసర వస్తువుల పంపిణీ

అనంతపురం నగరంలో స్థానిక వేణుగోపాల్ నగర్‌లోని టీడీపీ రాష్ట్ర మైనారిటీ అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్ నివాసంలో సోమవారం నారా లోకేశ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మదర్సా పిల్లలు, మౌజన్లు, పకీర్లకు నిత్యావసర వస్తువులు, కిట్లు పంపిణీ చేశారు. కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఈనెల 27న లోకేశ్ చేపట్టే పాదయాత్రను దిగ్విజయంగా సాగాలని దువ్వా చేశారు. టీడీపీ నేతలు జేఎల్ మురళీధర్, రాయల్ మురళీమోహన్, బోయ కృష్ణకుమార్, సద్దుల చెన్నప్ప తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలే లోకేశ్ కవచాలు

### ఘనంగా నారా లోకేశ్ జన్మదిన వేడుకలు.. పాదయాత్రలు, ర్యాలీలతో యువగళం యాత్రకు మద్దతు



సుంకులమ్మ ఆలయంలో కేకు కట్ చేస్తున్న టీడీపీ నేతలు

## సుంకులమ్మకు పూజలు

అనంతపురం జిల్లా గుంతకల్ నియోజకవర్గ టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వెంకటశివుడు యాదవ్ ఆధ్వర్యంలో నారా లోకేశ్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. గుత్తి మండలం క్రీబాట సుంకులమ్మకు చీర కుంకుమ సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. లోకేశ్ చేపట్టిన పాదయాత్ర దిగ్విజయంగా కొనసాగాలని అమ్మవారికి 101 టెంకాయలు కొట్టారు. అనంతరం టీడీపీ నాయకులు, కార్యకర్తలు కేకు కట్ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ గుత్తి పట్టణ మాజీ కన్వీనర్ నరేంద్ర చౌదరి, జావిద్‌జీ, నరసింహులు, సుంకన్నజీపాల్గొన్నారు.

**రాజంపేటలో..**

అన్నమయ్య జిల్లాలోని రాజంపేట నియోజకవర్గం టి.సుండుపల్లె మండలం టీడీపీ కార్యాలయంలో సోమవారం నారా లోకేశ్ జన్మదిన వేడుకలు జరిగాయి. టీడీపీ రాజంపేట నియోజకవర్గ ఇన్‌చార్జి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చెంగల్ రాయుడు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు కల్లే రెడ్డప్ప, కుంట శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

**మదనపల్లిలో..**

టీడీపీ మదనపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి దొమ్మలపాటి రమేష్ ఆధ్వర్యంలో స్థానిక పార్టీ కార్యాలయంలో సోమవారం నారా లోకేశ్ జన్మదిన వేడుకలు జరిగాయి. మదనపల్లి నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. యువ నాయకులు దొమ్మలపాటి యశస్విరాజ్ తదితరులు పాల్గొన్నారు.



సత్యసాయి జిల్లాలో కేకు కట్ చేస్తున్న పల్లె రఘునాథరెడ్డి



అనంతపురంలో ముస్లింలకు నిత్యావసర సరుకుల పంపిణీ

**పేదలకు అన్నదానం**

నారా లోకేశ్ జన్మదినం సందర్భంగా టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి, యంగ్ అండ్ డైనమిక్ లీడర్ నారా లోకేశ్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. శ్రీసత్యసాయి జిల్లాలోని సత్యసాయి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వద్ద అన్నదానం జరగ్గా, మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి పాల్గొన్నారు. నారా లోకేశ్ 40వ పుట్టినరోజు సందర్భంగా ఎమ్మిగనూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బీవీ జయనాగేశ్వరరెడ్డి ఆదేశాల మేరకు పార్టీ నాయకులు, కార్యకర్తలు సంబరాలు నిర్వహించారు. ఎమ్మిగనూరు పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పట్టణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



పీలేరు సబ్ జైలు వద్ద టీడీపీ నాయకులు

## అక్రమ కేసుల్లో అరెస్టై జైల్లో ఉన్న టిడిపి కార్యకర్తలకు పరామర్శ

ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసుల్లో అరెస్టై పీలేరు సబ్ జైల్లో ఉన్న పుంగనూరు నియోజకవర్గం రోంపిచర్లకు చెందిన టీడీపీ కార్యకర్తలను సోమవారం పార్టీ కడప ఇన్‌చార్జి అమీర్‌బాబు పరామర్శించారు. అలాగే, టీడీపీ రాజంపేట పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షుడు పి.సురేంద్ర యాదవ్ కూడా సబ్ జైల్లోకి వెళ్లి కార్యకర్తలతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి పీలేరు మండల అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, బీసీ విభాగం అధ్యక్షుడు వసంతల రాజా, రాష్ట్ర బీసీ నాయకుడు పురం రామమూర్తి, పీలేరు మండల తెలుగు యువత అధ్యక్షుడు నల్లరి రియాజ్, జడ్పీటీసీ మాజీ సభ్యుడు మల్లెల రెడ్డి, రాష్ట్ర మైనారిటీ కార్యదర్శి షౌకత్, సుహెల తదితరులు పాల్గొన్నారు.






**కేక్ కటింగ్** | లోకేశ్ జన్మదినం సందర్భంగా చిత్తూరు జిల్లాలోని పత్తికొండలో, కర్నూలు జిల్లా ఆలూరులో కేకు కట్ చేస్తున్న టీడీపీ శ్రేణులు



## ప్రజాగళాన్ని వినిపించాలి

యువగళంతో ప్రజగళాన్ని వినిపించి రాష్ట్ర భవిష్యత్తుకు బాటలు వేయాలని మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి అన్నారు. సత్యసాయి జిల్లా మడకశిర పట్టణంలో సోమవారం టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేశ్ జన్మదిన వేడుకలు జరిగాయి. తిప్పేస్వామితో పాటు రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి తదితరులు పాల్గొన్నారు. అనంతరం కేకు కట్ చేశారు.

# సంపాదకీయం

పార్టీ పాటలు

https://www.telugudesam.org/

## ఆ సంవత్సరం ఈ రోజు

2005



పరిటాల రవీంద్ర వర్ధంతి. పెనుగొండ దివంగత శాసన సభ సభ్యుడు. టిడిపిలో ప్రముఖ నాయకుడు. మంత్రిగా పనిచేశాడు.





# చైతన్యరథం

మంగళవారం, 24 జనవరి 2023


1923 100 2023

పుట్టినరోజు

ఎన్‌టి రామారావు



**తారకరాముని**

జననం : 28 మే 1923
విద్యాభ్యాసం : నిమ్మకూరు, విజయవాడ, గుంటూరు
వివాహం : 2 మే 1942
ఉద్యోగం : 1947 - సబ్ రిజిస్ట్రార్, ప్రత్తిపాడు, గుంటూరుజిల్లా
సినీ ప్రవేశం : 1949 - మన దేశం
రాజకీయ ప్రవేశం : 29 మార్చి 1982
ముఖ్యమంత్రి : 9 జనవరి 1983
నిర్యాణము : 18 జనవరి 1996

– టి.డి. జనార్ధన్

శతవసంతాల యుగపురుషునికి నీరాజనం

## ఆక్వా రైతుల బాధలు చెప్పనలవి కాదు

ఆక్వా రైతులకు అత్యంత ప్రధానమైనది విద్యుత్. చంద్రబాబు నాయుడు పాలనలో ఆక్వా రైతులకు ట్రాన్స్ ఫార్మర్లు ఉచితంగా అందిస్తే ఆ ట్రాన్స్ ఫార్మర్లకు రిపేర్లు చేయడానికి కూడా ప్రస్తుత ప్రభుత్వం ముందుకు రావడం లేదు. టీడీపీ హయాంలో విద్యుత్ సబ్సిడీలపై నాడు అప్పుడు ప్రతిపక్ష నేతగా ఉన్న జగన్మోహన్ రెడ్డి ఎంతగానో అవహేళన చేశారు. ఇప్పుడు అసలు సబ్సిడీ ఇవ్వకుండా మోసం చేస్తున్నారు. రైతులంటే ప్రభుత్వానికి ఎంత చిన్న చూపంటే విరిగిపోయిన కరెంట్ పోల్స్ మార్చమంటే ముందుకు రావడం లేదు. రైతులే మరమ్మతులు చేసుకోమంటున్నారు. మరోవైపు ఆక్వా సాగుకు కీలకమైన సోయా ధర తగ్గుతుంటే ఫీడ్ ధరలు పెంచుతున్నారు. మరోవైపు రొయ్యల ధరలూ పతనం చేశారు. గతంలో ఒక్కో రైతు టన్నుల కొద్దీ రొయ్యలు ఎంతో సులువుగా అమ్మితే ఇప్పుడు అమ్మకాలకు కూడా అవస్థలు పడుతున్నారు. 60 కౌంట్ రొయ్యలకు రూ.225 ఇస్తామని. అది కూడా మూడు నెలల తర్వాత ఇస్తామంటూ వైసీపీ దళారులు బేరాలు పెడుతున్నారు. కానీ ఫీడ్‌కు మాత్రం డబ్బులిస్తేనే ఇస్తామంటున్నారు. తాజాగా ఫీడ్ కొనుగోళ్లు తగ్గాయని నివేదికలు బయట పెడుతున్నాయి. అంటే రైతులు సాగుకు ముందుకు రావడం లేదన్నది స్పష్టంగా తెలుస్తోంది. ఈ ప్రభావంతో బ్యాంకులు రుణాలిచ్చేందుకు కూడా వెనకాడు తున్నారు. చెరువుల్ని రెన్యువల్ చేయడం కోసం కూడా రైతుల్ని అధికారులు ముప్పుతిప్పలు పెడుతున్నారు. గతంలో రెన్యువల్ చేయమంటే స్టాంప్ వేసి రెన్యువల్ చేసేవారు. ఇప్పుడు అధి కారుల చుట్టూ ఐదారు నెలల తిరగాల్సిన పరిస్థితి నెలకొంది.

## విద్యుత్ డిస్కంల కొత్త పల్లవి

ఎనిమిదేళ్ల కిత్రం కొనుగోలు చేసినా విద్యుత్ మీటర్లు కచ్చితమైన రీడింగ్ చూపిస్తున్న మరింత ఆధునిక వ్యవస్థ కావాలని డిస్కంలు కొత్తపల్లవి ఎత్తుకొన్నాయి. పాత మీటర్ల స్థానంలో కొత్త వాటిని ఏర్పాటు చేస్తామని చెబుతున్న వాదనలు ఎటువంటి పస కనిపించడం లేదు. గతంలో ఐఎస్ఐ మార్కు కలిగిన మీటర్లనే బిగించారు. అదేదో పెద్ద నేరమైనట్లుగా అప్పట్లో ప్రతిపక్ష నేతగా ఉన్న జగన్ గగ్గోలు పెట్టారు. మీటర్లే బిగించకూడదని డిమాండ్ చేసిన పెద్ద మనిషి ప్రస్తుతం ప్రతి పంపుసెట్టుకు మీటర్లు బిగించాల్సిందేనని పట్టుబట్టి కూర్చోన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒక రకంగా, అధికారంలోకి వచ్చాక మరో రకంగా జగన్‌కు అలవాటుగా మారిపోయింది. తన నిర్ణయాల వల్ల ఎంతమంది ఇబ్బంది పడ్డ ఖతరు చేయరు.

## ఉత్పాదకత ఉపాధి రంగాలకు బడ్జెట్‌లో ప్రాధాన్యత




చెరుకూరి కుటుంబరావు

గత వారాంతంలో దేశ స్టాక్ మార్కెట్లో ఫలితాలు ఆశా జనకంగా ముగిశాయి. సెన్సెక్స్ 361 పాయింట్లు పెరిగి 60, 622 చేరుకుంటే, నిఫ్టీ 71 పెరిగి 18, 028 వద్ద నిలకడగా ఉంది. విస్తృత పరిధిగల మార్కెట్ల పనితీరు సక్రమంగా లేకపోవడం బెంచ్ మార్క్ సూచీలకు దన్నుగా నిలిచాయి. నిఫ్టీ మిడ్ క్యాప్, స్మాల్ క్యాప్ సూచీలు 0.7, 1.1 శాతానికి దిగజారాయి. విదేశీ మదుపుదారులు తమ పెట్టుబడులను ఉపసంహరించుకోవడం మరొక వారం కొనసాగినప్పటికీ మొత్తంతో పోల్చుకుంటే కొంత తక్కువ అనే చెప్పాలి. విదేశీ మదుపరులు ఆర్థిక లాభాలు తెచ్చిపెట్టే చౌకబారు మార్కెట్లైన చైనా, హాంకాంగ్ తరలించే అవకాశం ఉన్నప్పటికీ భారత ఆర్థిక వ్యవస్థకు వచ్చే నష్టం ఏమీ ఉండదని అని మార్కెట్ నిపుణులు భావిస్తున్నారు. అతి పెద్ద ఆర్థిక వ్యవస్థలతో పోల్చుకుంటే భారత ఆర్థిక వ్యవస్థ పరుగులు పెడుతుందనే చెప్పాలి. కేంద్ర బడ్జెట్ మరి కొన్ని రోజుల్లో రానున్నది. ఈ ఏడాదిలో జరిగే తొమ్మిది రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు, ఆ తర్వాత జరిగే లోక్ సభ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని బడ్జెట్ రూపొందిస్తారని విశ్లేషకులు భావిస్తున్నారు. బడ్జెట్లో రెండు లక్షల కోట్ల వరకు ఉత్పాదకతతో ముడిపడిన ప్రోత్సాహక పథకాలకు కేటాయించే అవకాశం ఉంది. ఆటోమొబైల్స్, ఫార్మా, వస్త్ర పరిశ్రమ, ఆహార ఉత్పత్తులు, అధిక సామర్థ్యం గల సోలార్ పివి మాడ్యూల్స్, రసాయన పరిశ్రమ, స్టీల్ పరిశ్రమ వంటి 14 రంగాలకు ఈ మొత్తాలను కేటాయించే అవకాశం ఎక్కువగా ఉంది. అత్యధిక ఉద్యోగ అవకాశాలు కల్పించే అవకాశం ఉన్న ఆట వస్తువులు, సైకిల్ పరిశ్రమ, చర్మ పరిశ్రమ, చెప్పుల పరిశ్రమకు వచ్చే బడ్జెట్లో అగ్ర తాంబూలం ఇచ్చే అవకాశం ఉందని పారిశ్రామిక వర్గాలు పేర్కొంటున్నాయి. అలాగే రైల్వేలు, జలజీవన్ మిషన్ వంటి రంగాలకు బడ్జెట్లో కేటాయింపులు పెరిగే అవకాశం ఉంది. రైల్వే శాఖకు అత్యంత ప్రాధాన్యత లభించవచ్చు. మొత్తం బడ్జెట్లో రైల్వేలకు 15% వరకు ఉండవచ్చునని అంటున్నారు. రైల్వేల వ్యవస్థను మరింత ఆధునీకరించాలన్న సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం ఉంది. రైల్వేలైన్ల విద్యుదీకరణ, స్టేషన్ల అభివృద్ధి, వందే భారత్ రైళ్ల వంటివి అందులో భాగంగా ఉన్నాయి. స్టాక్ మార్కెట్లకు సంబంధించినంత వరకు కొన్ని సూత్రాలు ఉన్నాయి. మీరు తీసుకున్న నిర్ణయం సరైనదా కాదా అన్నది ప్రధానం కాబట్టి. మీ నిర్ణయం సరైనదే అయినప్పుడు ఎంత సంపాదించారు. కానప్పుడు ఎంత కోల్పోయారన్నది స్టాక్ మార్కెట్ల వ్యాపార సూత్రం. దీనిని ఒంట పట్టించుకుంటేనే స్టాక్ మార్కెట్ వ్యాపారంలో జయాపజయాలను అర్థం చేసుకునే అవకాశం ఉంటుంది.ఇది ఇలా వుండగా రానున్న బడ్జెట్‌లో ఆదాయపన్ను రాయితీలపై పలువురు ఆశ పెట్టుకొని ఉన్నారు. కేంద్రం ఈ విషయంలో ఏ విధంగా స్పందిస్తుందో ఎదురు చూడాలి.

ఆరోగ్యం

చైతన్యరథం

https://www.telugudesam.org/

తేనె కళ్ళకు చాలా మంచిది. దాహాన్ని తీరుస్తుంది. కఫాన్ని దూరం చేస్తుంది. మూత్ర సంబంధ సమస్యలు, శ్వాసనాళాల్లో ఆస్తమా, దగ్గు, విరేచనాలు, వికారం, వాంతులని దూరం చేస్తుంది. గుండెకి చాలా మంచిది. చర్మాన్ని మెరుగ్గా చేస్తుంది.



# నానబెట్టిన వాల్ నట్స్‌తో డయాబెటిస్ కంట్రోల్





మధుమేహం (డయాబెటిస్) ఈ రోజుల్లో ప్రతి ఒక్కరికీ వచ్చేస్తోంది. ఒకప్పుడు వయస్సు మీదకు వచ్చినప్పుడు మాత్రమే ఈ వ్యాధి బయటపడేది. ఇప్పుడు మారిన జీవశైలి, ఒత్తిడి వల్ల ఇది సాధారణ వ్యాధిగా మారిపోయింది.
ఆరోగ్యకరమైన పోషకాహారం గురించి మాట్లాడుకునేప్పుడు నట్స్, సీడ్స్ ప్రముఖంగా వినిపిస్తాయి. ఎందుకంటే వీటిల్లో చాలా ప్రయోజనాలు ఉంటాయి. ఇవి శరీరాన్ని శక్తివంతంగా ఉంచుతాయి. పోషకాలతో నిండిన అటువంటి వాటిల్లో ఒకటి వాల్‌నట్స్. వాల్‌నట్‌లు, మనిషి మెదడు ఆకారంలో ఉంటుంది. శరీరం మొత్తానికి ఉపయోగపడుతుంది. కొన్ని అధ్యయనాల ప్రకారం, డయాబెటిస్‌ను కంట్రోల్ చేయడంలో బాగా పనిచేస్తుంది. వాల్‌నట్‌లను నానబెట్టడం ఆరోగ్యకరమైన అలవాటు. ఎందుకంటే నట్స్, సీడ్స్ లో కొన్ని ఎంజైమ్ లు ఉంటాయి. ఈ ఎంజైమ్ లను పచ్చిగా జీర్ణం చేయడం కష్టం. అందువల్ల, వీటిని నానబెట్టడం వల్ల చక్కగా జీర్ణమవుతాయి. అంతేకాదు నానబెట్టడం వల్ల వాటిలోని పోషకవిలువలు తగ్గిపోవని, లక్షణాల్లో ఏమాత్రం తేడా రాదని తేలింది. ప్రతిరోజూ నానబెట్టిన వాల్‌నట్‌లను తినడం వల్ల టైప్ 2 డయాబెటిస్‌ను కంట్రోల్ చేయచ్చట. వీటిల్లో ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. రక్తంలో చక్కెరను శరీరంలోకి విడుదల చేయడాన్ని తగ్గిస్తాయి. ఇది హానికరమైన చక్కెర స్థాయిలు అకస్మాత్తుగా పెరగకుండా చూస్తాయి. అలాగే, నానబెట్టిన వాల్‌నట్‌లలో గ్లైసెమిక్ ఇండెక్స్ 15 మాత్రమే ఉంటుంది. వాల్‌నట్‌లు ఇన్సులిన్ నిరోధకతను పెంచడానికి, రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయని కూడా తేలింది.

## ఆరోగ్య చిట్కాలు

**1** టీ తాగే ముందు ఓ. గ్లాసు నీరు తాగడం మంచిది. డైరెక్టుగా టీ తీసుకుంటే అజీర్ణం, గుండెల్లో మంట కలుగుతుంది. కెఫీన్ మూత్ర విసర్జన స్వభావం కలిగి ఉంటుంది.



**2** స్వీట్స్, బేకరీ ఫుడ్స్, సాఫ్ట్ డ్రింక్స్ సిఫార్సు చేసిన దానికంటే ఎక్కువ చక్కెర శాతం ఉంటుందని, ఇవి ఎక్కువగా తింటే ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదమని డాక్టర్లు హెచ్చరిస్తున్నారు.



**3** మీ టూత్ బ్రష్‌ను సెలెక్ట్ చేసుకునేప్పుడు, రెండు విషయాలు గుర్తుపెట్టుకోండి. ట్రిపుల్-యాక్షన్ బ్రిస్టల్స్, డైమండ్ షేప్ హెడ్స్, ఈ టూత్ బ్రష్‌లు మురికిగా ఉన్న ఏరియాను పూర్తిగా క్లీన్ చేయడానికి స్పెషల్‌గా తయారు చేశారు. మీరు ఎలక్ట్రిక్ టూత్ బ్రష్‌ని కూడా వాడొచ్చు.



## హెల్ప్ డెస్క్

### చలి నుంచి రక్షణకు జాగ్రత్తలు తప్పనిసరి



చలికాలంలో జలుబు, దగ్గు ఇతర ఇన్ఫెక్షన్లు వచ్చే అవకాశముంది. ఇలాంటి పరిస్థితిలో ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలి. ముఖ్యంగా ఇంటిని శుభ్రపరచడం ఆ తరువాత స్నానం చేయడం వరకు చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. చలికాలంలో ఆరోగ్యంగా ఉండటానికి మీరు గుర్తుంచుకోవలసిన విషయాలు ఏంటంటే మనమందరం చలిలో బయట తిరిగితే వచ్చిన తర్వాత తప్పకుండా వేడినీటితో స్నానం చేయాలి. చలికాలంలో ఇన్ఫెక్షన్, దగ్గు, జలుబును నివారించడానికి ఇది అత్యంత ప్రభావవంతమైన మార్గాలలో ఒకటి. అలాగే బయటకి వెళ్లాల్సి వస్తే తప్పకుండా స్కార్ఫ్‌లు వాడాలి.

### ఆనియన్ రింగ్స్ బోర్ కొడితే క్యాప్సికమ్ రింగ్స్ ట్రై చేయండి



కావలసినవి : క్యాప్సికమ్ 3, (గుండ్రంగా చక్రాల్లా కట్ చేసుకోవాలి). శనగపిండి 1 కప్పు, బియ్యప్పిండి, కారం 1 టేబుల్ స్పూన్ చొప్పున ఉప్పు తగినంత, బేకింగ్ సోడా పావు టేబుల్ స్పూన్, అల్లం వెల్లుల్లి పేస్ట్ పావు టీ స్పూన్, నీళ్లు సరిపడా, నూనె డీప్ ఫ్రైకి సరిపడా, తయారీ : ముందుగా ఒక బౌల్ తీసుకోవాలి. అందులో శనగపిండి, బియ్యప్పిండి, కారం, తగినంత ఉప్పు వేయాలి.
అదే విధంగా బేకింగ్ సోడా, అల్లం వెల్లుల్లి పేస్ట్ వేసుకుని బాగా కలిపాలి.
కొద్దికొద్దిగా నీళ్లు పోసుకుంటూ తోపులా చేసుకోవాలి.
అందులో క్యాప్సికమ్ ముక్కల్ని బాగా ముంచి..
కాగుతున్న నూనెలో దోరగా వేయించుకోవాలి.
వేడివేడిగా ఉన్నప్పుడే సర్వ్ చేసుకోవాలి.
టొమాటో సాస్ లేదా చట్నీల్లో ఈ రింగ్స్ భలే రుచిగా ఉంటాయి.

చైతన్యరథం
https://www.telugudesam.org/

# చిత్రం



"గోపీచంద్ మలినేని నా సినిమా చూసేందుకు వెళ్లి దెబ్బలు తిన్నారు. కారణం చెబితే ఇప్పుడు ఆయనపై కేసు నమోదు చేస్తారు. కేసులు బుక్ చేయడం ఇప్పుడు చాలా తేలిక కదా."
- బాలకృష్ణ, కథానాయకుడు



75

వెంకటేష్ తన 75వ సినిమాను ప్రకటించేశాడు. సైలేష్ కొలను దర్శకత్వంలో చేయబోతున్నట్లు మేకర్స్ తాజాగా ప్రీలుక్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు.



## సోషల్ మీడియాను సీరియస్‌గా తీసుకోను

హిందీలో ఎక్కువ, దక్షిణాదిలో అప్పుడప్పుడూ మెరుస్తూ అలరిస్తోంది అందాల నాయిక రకుల్ ప్రీత్ సింగ్. ప్రస్తుతం హిందీ చిత్రసీమలో తన అదృష్టాన్ని పరీక్షించుకుంటుంది. అయితే తన తాజా ఇంటర్వ్యూలో అనేక విషయాల్ని పంచుకుంది. సోషల్ మీడియా గురించి ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేసింది. సామాజిక మాధ్యమాల్ని తాను ఏ రోజూ సీరియస్‌గా తీసుకోలేదని పేర్కొంది. కేవలం అభిమానులకు తన సినిమాల సమాచారాన్ని చేరవేస్తూ, వ్యక్తిగత జీవితం తాలూకు కొన్ని విషయాల్ని షేర్ చేసుకునేందుకే సోషల్ మీడియాను వినియోగిస్తానని స్పష్టం చేసింది. ఆమె మాట్లాడుతూ 'సోషల్ మీడియాలో పాజిటివ్‌తో పాటు నెగెటివ్ అంశాలుంటాయి. అయితే వాటి గురించి నేను పెద్దగా ఆలోచించను. అభిమానులు నా గురించి మరిన్ని కొత్త విషయాల్ని తెలుసుకునే వేదికగానే సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్స్‌ను ఉపయోగిస్తా' అని చెప్పింది.



## తప్పుడు వార్తలను ఖండిస్తున్నా: సింగర్ మంగ్లీ

సింగర్ మంగ్లీ కారుపై రాళ్ల దాడి జరిగిందని గత రెండు రోజులుగా వార్తలు హల్‌చల్ చేస్తున్నాయి. ఈ వార్తలపై మంగ్లీ స్పందించింది. "బళ్లారిలో నాపై దాడి జరిగినట్లు సామాజిక మాధ్యమాల్లో వస్తున్న తప్పుడు వార్తలను పూర్తిగా ఖండిస్తున్నాను. నేను పాల్గొన్న వాటిల్లో ఇదో గొప్ప కార్యక్రమం. కన్నడ ప్రజలు నాకు మద్దతుగా నిలవడంతోపాటు ఎంతో ప్రేమ చూపారు. అక్కడి అధికారులు, నిర్వాహకులు నన్ను ఎంతో జాగ్రత్తగా చూసుకున్నారు. ఈ విషయాన్ని మాటల్లో చెప్పలేను. నా ప్రతిష్టను దెబ్బతీసేందుకు ఇదంతా చేస్తున్నారు. నాపై జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని ఖండిస్తున్నాను" అని మంగ్లీ పేర్కొన్నారు.

# క్రీడలు

భారత్, న్యూజిలాండ్ మధ్య 3వ వన్డే మ్యాచ్ జనవరి 24న జరగనుంది.



## పంత్ త్వరగా కోలుకోవాలంటూ క్రికెటర్ల పూజలు

రోడ్డు ప్రమాదంలో గాయపడిన పంత్ కోసం తోటి ఆటగాళ్లు సూర్యకుమార్ యాదవ్, కుల్‌దీప్ యాదవ్, వాషింగ్టన్ సుందర్ పూజలు చేశారు. పంత్ త్వరగా కోలుకోవాలని మధ్యప్రదేశ్‌లోని ప్రఖ్యాత ఉజ్జయిని ఆలయంలో వీరంతా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్యకుమార్ మాట్లాడుతూ.. "రిషభ్ పంత్ త్వరగా కోలుకోవాలని మేం ఆ భగవంతుడిని ప్రార్థించాం. అతడు జట్టులోకి తిరిగిరావడం టీమ్‌ఇండియాకు చాలా ముఖ్యం" అని తెలిపాడు.

### నేటి మ్యాచ్‌లు

ఇండియా x న్యూజిలాండ్
(సా.1.30 నుంచి)

## 'క్రాస్‌ఓవర్'లో భారత్ పరాజయం హాకీ ప్రపంచకప్ నుంచి నిష్క్రమణ

పురుషుల హాకీ ప్రపంచకప్ నుంచి భారత జట్టు నిష్క్రమించింది. గ్రూప్ దశలో చక్కటి ప్రదర్శన కనబర్చిన టీమ్‌ఇండియా.. ఆదివారం ఉత్కంఠభరితంగా సాగిన క్రాస్ ఓవర్ మ్యాచ్‌లో పరాజయం పాలైంది. వరుసగా రెండోసారి స్వదేశంలో జరుగుతున్న మెగాటోర్నీలో భారత్‌కు నిరాశ తప్పలేదు. క్రాస్ ఓవర్ పోరు తొలుత 3-3తో సమం కాగా.. విజేతను తేల్చేందుకు షూటౌట్ నిర్వహించారు. అందులో న్యూజిలాండ్ 5-4 తేడాతో గెలుపొందింది. ర్యాంకింగ్స్‌లో మనకంటే వెనుకబడి ఉన్న న్యూజిలాండ్‌పై భారత్ మెరుగైన ఆటతీరు కనబర్చడంలో విఫలమైంది. నిర్ణీత సమయంలో భారత్ తరఫున లలిత్ ఉపాధ్యాయ్ (17వ నిమిషంలో), సుఖ్‌జీత్ సింగ్ (24వ ని.లో), వరుణ్ కుమార్ (40వ ని.లో) ఒక్కో గోల్ చేశారు. సామ్ లేన్ (28వ ని.లో), కెన్ రస్సెల్ (43వ ని.లో), సీన్ ఫిన్లే (49వ ని.లో) న్యూజిలాండ్‌కు గోల్స్ అందించారు. తొలి అర్ధభాగంలో ఫుల్ జోష్‌లో కనిపించిన భారత్ ఒక దశలో 2-0తో తిరుగులేని ఆధిక్యం కొనసాగించినా.. చివరకు ఒత్తిడికి గురై ప్రత్యర్థికి రెండు పెనాల్టీ కార్నర్‌లను అప్పనంగా అందించింది. షూటౌట్ సమయంలో మనవాళ్ల తప్పిదాలకు తోడు స్టార్ గోల్‌కీపర్ శ్రీజేశ్ గాయపడటం టీమ్‌ఇండియాకు ప్రతిబంధకంగా మారింది. తొలి షూటౌట్‌లో ఇరు జట్లు సమంగా నిలువగా.. రెండో షూటౌట్‌లో పైచేయి కనబర్చిన న్యూజిలాండ్ నేరుగా క్వార్టర్స్‌కు చేరింది. సడెన్ డెత్‌లో కెప్టెన్ హర్మన్‌ప్రీత్ బంతిని గోల్‌పోస్ట్‌లోకి పంపలేకపోగా.. 15 వేల మందికి పైగా అభిమానులతో కిక్కిరిసిన మైదానంలో నిశబ్దం రాజ్యమేలింది. 48 ఏండ్ల తర్వాత భారత్ కప్పు ముద్దాడుతుందనుకున్న సగటు అభిమానుల ఆశలు అడియాశలయ్యాయి. స్పెయిన్, మలేషియా మధ్య జరిగిన మ్యాచ్‌లో కూడా షూటౌటౌ ద్వారానే ఫలితం తేలింది. షూటౌట్‌లో స్పెయిన్4-3తో మలేషియాపై నెగ్గింది.



## తెలంగాణ



నారా లోకేష్ తలపెట్టిన యువగళం పాదయాత్రకు ఒక కుటుంబ సభ్యురాలిగా నా మద్దతు ఎప్పుడు ఉంటుంది. రాష్ట్రంలోని కార్యకర్తలందరి మద్దతు ఉంటుంది. తెలంగాణలో కాసాని నాయకత్వంలో టీడీపికి పూర్వవైభవం తీసుకొస్తాం.

– నందమూరి సుహాసిని, టీటీడిపి ఉపాధ్యక్షురాలు

# ఉద్యమ స్థాయిలో.. ఇంటింటికీ తెలుగుదేశం



- వారం రోజుల పాటు టిటిడిపి కార్యాచరణ
- 540 గ్రామీణ మండలాలు, 661 మున్సిపల్ కార్పోరేషన్ డివిజన్లు, మున్సిపాలిటీలు యూనిట్‌గా కార్యాచరణ అమలు
- మహిళామణులకు బొట్టు పెట్టి పార్టీ కరపత్రాల పంపిణీ
- రాష్ట్ర స్థాయి నాయకులకు పర్యవేక్షణ బాధ్యతలు
- టిటిడిపి అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ వెల్లడి

తెలుగుదేశం పార్టీ చేపట్టనున్న "ఇంటింటికి టీడీపీ" కార్యక్రమన్ని ప్రతి ఇంటికి వెళ్లి మహిళలకు బొట్టుపెట్టి టీడీపీ కరపత్రాన్ని ప్రతి ఇంటికి అందచేయునున్నామని, దీనిపై కార్యచరణను రూపొందిస్తున్నామని తెలంగాణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ అన్నారు. ఎన్టీఆర్ భవన్లో  కాసాని అధ్యక్షతన సోమవారం రాష్ట్ర విస్తృతస్థాయి సమావేశం జరిగింది. తొలుతా ఎన్టీఆర్ విగ్రహానికి నివాళి అర్పించారు. ఈ సమావేశంలో ఇంటింటికి టీడీపీ, కమిటీలు, సభ్యత్వ నమోదు తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా కాసాని మాట్లాడుతూ "ఇంటింటికి టీడీపీ" కార్యక్రమ అమలుకు మండల, మున్సిపల్, డివిజన్ వంటి స్థానిక సంస్థలను యూనిట్లుగా తీసుకొంటున్నామని అన్నారు. మొత్తం 1300 లకు పైగా యూనిట్లు వస్తున్నాయని, వీటికి రాష్ట్రస్థాయి నుండి అబ్జర్వర్లను వేయబోతున్నామని అన్నారు. ప్రతి యూనిట్‌కు కరపత్రం, సభ్యత్వ నమోదు పుస్తకం వంటి అన్ని వివరాలతో కూడిన ఒక కిట్ అందజేయనున్నట్లు చెప్పారు. స్థానికంగా ఎక్కడికక్కడ కమిటీలను వేసే బాధ్యతను అబ్జర్వర్లకు ఇవ్వబోతున్నామన్నారు. రాష్ట్రస్థాయిలో మానిటరింగ్ కమిటీ ఉంటుందని అన్నారు. స్థానిక సంస్థలలో రిజర్వేషన్ల ప్రకారం 2 సంవత్సరాల ముందే అభ్యర్థులను ప్రకటించి వారికి బాధ్యతలు అప్పగించనున్నామని అన్నారు. శాసనసభ ఎన్నికలముందే స్థానిక సంస్థలలో నాయకత్వాన్ని ప్రకటించనున్నామని అన్నారు. ప్రతి చౌరస్తాలో పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం చేయాలని నిర్ణయించాం. తెలంగాణ రాష్ట్ర సమన్వయకర్త, కంభంపాటి రామమోహన్ రావు మాట్లాడుతూ కాసాని జ్ఞానేశ్వర్ అధ్యక్షతన ఖమ్మంలో జరిగిన తెలుగుదేశం పార్టీ సభ విజయవంతమైందన్నారు. ఈ సభ తర్వాత బీఆర్ఎస్ నిర్వహించిన సభకు స్పందన లేదని చెప్పారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పార్టీని ఏ విధంగా పునర్నిర్మాణం చేయాలో అన్నదానిపై ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్లాలని కోరారు.

పొలిట్ బ్యూరో సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ కర్నూనగరం నుంచి కరోనా వ్యాక్సిన్ తయారీ నగరంగా హైదరాబాద్ అభివృద్ధి చెందిందంటే అది చంద్రబాబు, టీడిపి ప్రభుత్వం చేసిన అభివృద్ధే కారణమని అన్నారు. రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షురాలు నందమూరి సుహాసిని మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్‌కు అందరం మద్దతుగా ఉండి టిడిపికి పూర్వవైభవం తీసుకొద్దామని అన్నారు. తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షులు పొగాకు జయరామ్ చందర్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ ఉంది? అని అన్నవారికి ఖమ్మం సభ ద్వారా కాసాని జ్ఞానేశ్వర్ చూపించారని అన్నారు. రాష్ట్రంలో టీడీపీ జెండా రెపరెపలాడబోతున్నదని అన్నారు. సికింద్రాబాద్ పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు పిన్నమనేని సాయిబాబా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, కేంద్ర కమిటీ సభ్యులు, రాష్ట్ర కమిటీ సభ్యులు, రాష్ట్ర అనుబంధ సంఘాల కమిటీ సభ్యులు, పార్లమెంట్ అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్‌ఛార్జీలు, కో-ఆర్డినేటర్లు,త్రీ మెన్, ఫైవ్ మెన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## నేడు ఎన్టీఆర్ భవన్‌లో పరిటాల రవి వర్ధంతి

హైదరాబాద్ ఎన్టీఆర్ భవన్‌లో మంగళవారం మాజీమంత్రి పరిటాల రవీంద్ర వర్ధంతి కార్యక్రమం నిర్వహించనున్నారు. అందుకు సంబంధించి ఏర్పాట్లు చేపట్టారు. కార్యక్రమంలో పార్టీ శ్రేణులు అందరూ పాల్గొనాలని నాయకులు పిలుపునిచ్చారు.



టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన సందర్భంగా షాద్‌నగర్ దేవాలయంలో పూజలు నిర్వహిస్తున్న పొలిట్‌బ్యూరో సభ్యులు బక్కని నర్సింహులు

# నారా లోకేష్ పాదయాత్రకు టిటిడిపి సంఘీభావం

**ఎన్టీఆర్ భవన్లో ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు**
**యువగళం పాదయాత్ర పోస్టర్, లోగో టీ షర్ట్ విడుదల**



తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టిన రోజు సందర్భంగా రాష్ట్ర తెలుగు యువత ఆధ్వర్యంలో కాసాని జ్ఞానేశ్వర్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ నెల జనవరి 27వ తేదీన లోకేష్ చేపట్టనున్న పాదయాత్ర సందర్భంగా రుపొందించిన యువగళం పోస్టరు, టీ షర్టులను కాసాని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కాసాని జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ ఈ పాదయాత్రలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రాంతాలు సరిహద్దుగా గల ప్రదేశాలలో రాష్ట్ర యువత, విద్యార్థి, అనుబంధ సంఘాలు, రాష్ట్ర నాయకత్వం సంఘీభావం తెలిపుతూ పాదయాత్రలో పాలుపంచుకోవాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర సమన్వయకర్త, కంభంపాటి రామమోహన్ రావు మాట్లాడుతూ 400 రోజులపాటు 4,000 కి.మీ.ల పాదయాత్రను నారా లోకేష్ చేపట్టడం సాహసోపేతమని అన్నారు. పొలిట్ బ్యూరో సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ లోకేష్ కుప్పం నుంచి ఇచ్ఛాపురం వరకు పాదయాత్రను చేపట్టనున్నారు. ఇదొక పెద్ద యజ్ఞమని అన్నారు. ఈ పాదయాత్ర ద్వారా తెలుగుదేశం పార్టీకి పూర్వవైభవం, పునరుత్తేజం రావాలని. మొట్టమొదటిసారిగా కార్యకర్తల సంక్షేమ నిధిని ప్రవేశపెట్టి దూరదృష్టిగల నాయకుడిగా నారా లోకేష్ పేరొందారని అన్నారు. పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బక్కని నర్సింహులు మాట్లాడుతూ లోకేష్ పుట్టిన రోజు సందర్భంగా షాద్‌నగర్ ఉత్తర రామలింగేశ్వరస్వామి దేవాలయంలో పూజలు చేయించడం జరిగిందని అన్నారు. చంద్రబాబు  చంద్రగిరి నియోజకవర్గం నుంచి పోటీ చేసిన సందర్భంలో 28 సంవత్సరాల వయసులో కాణిపాకం నుంచి పాదయాత్ర చేశారని గుర్తుచేశారు. రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షురాలు నందమూరి సుహాసిని మాట్లాడుతూ లోకేష్ పుట్టిన రోజు సందర్భంగా శు భాకాంక్షలను తెలియజేశారు. తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షులు పొగాకు జయరామ్ చందర్ మాట్లాడుతూ ప్రజల కష్టాలను తెలుసుకోవడానికి, సైకో ముఖ్యమంత్రి పాలన నుంచి విముక్తి కలిగించడానికి లోకేష్ పాదయాత్ర చేపట్టనున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, కేంద్ర కమిటీ సభ్యులు, రాష్ట్ర కమిటీ సభ్యులు, రాష్ట్ర అనుబంధ సంఘాల కమిటీ సభ్యులు, పార్లమెంట్ అధ్యక్షులు, ఇన్‌ఛార్జ్‌లు, కో-ఆర్డినేటర్లు, త్రీ మెన్, ఫైవ్ మెన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.